అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 235 | 05-10-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2 లో..

## పదేళ్లు ప్రభుత్వాసు పత్రులను భ్రష్టు పట్టించారు

హరీష్‌రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

●శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం

●కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ

●బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

2 లో..



ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.



## ఎర్రగడ్డ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలిపించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..



## అమెరికాలో దుండగుడి కాల్పులు

హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి

సిఎం రేవంత్ దిగ్భ్రాంతి..హరీష్ రావు పరామర్శ

2 లో..





## స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

2 లో..

జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రిమెన్ కమిటీ

## లండన్‌లో గుండె పోటుతో తెలంగాణ యువకుడు మృతి

**జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్‌రెడ్డి(26) లండన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన రెండు సంవత్సరాల క్రితం పీజీ చేసేందుకు లండన్ వెళ్లి ఇటీవలే పూర్తి చేశారు. వర్క్ వీసా కూడా వచ్చింది. మహేందర్ తండ్రి రమేశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడి మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

### మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల

### అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు.



6 లో..

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



2 లో..

## మరోమారు హైడ్రా దూకుడు

కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత

హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా

దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి



## ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి

లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీస్ రావు హెచ్చరిక

పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన

6 లో..

బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు.

అక్షరకలం

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం







## శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం

### కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోదీ

### బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి







ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# ఎర్రగడ్డ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలిపించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎలా గెలిపించారో.. జూబ్లీహిల్స్ లోనూ గెలిపించాలని కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్ధేశం చేశారు . జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి తీసుకున్నారని.. కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ ఎర్రగడ్డ డివిజన్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రగడ్డ డివిజన్ లోని 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నటరాజ్ నగర్, శంకర్‌లాల్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ వద్ద అల రోడ్లు వేయడం / నటరాజ్ నగర్, బంజారా నగర్, కమ్యూనిటీ హాల్‌ల పునరుద్ధరణ కు శంకుస్థాపన పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి ,మీర్జా రియాజ్ హాల్ హాసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ , ఉకార్పొరేటర్ సీఎన్ రెడ్డి ,నవీన్ యాదవ్, అజారుద్దీన్,జోనల్ కమిషనర్ హేమంత్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.ఎర్రగడ్డ డివిజన్ లో 2.16 లక్షల రూపాయల తో సీసీ రోడ్లకు / కమ్యూనిటీ శంకుస్థాపన చేశామని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. 54 లక్షల రూపాయలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నాం. పక్కన ఉన్న స్థలం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం..రేపటి నుండి పనులు ప్రారంభం అవుతాయని.. వాకింగ్ ట్రాక్ ,పిల్లల గేమ్స్ తదితర ఏర్పాటు చేస్తారు..అధికారులకు ఇప్పటికే ఆదేశించామన్నారు. డ్రింకింగ్ వాటర్ ,శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతి తో ఓట్లు అడగాలని చూస్తున్నారు..ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారు. కంటోన్మెంట్ ఎన్నికల మాదిరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు..అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేస్తున్నామని.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి జోడెద్దుల మాదిరి పని చేస్తుందని ఆయన అన్నారు.

# పదేళ్లు ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించారు

### హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పదేళ్ల పాటు ప్రభుత్వాస్పత్రులను గాలికి వదిలేసి ఇప్పుడు మాకు పాఠాలు చెబుతున్నారని, ఎన్ని కుప్పిగంతులు వేసినా జూబ్లీహిల్స్ ప్రజలు హరీష్ రావు, కేటీఆర్‌లను పట్టించుకోరని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వాతావరణం దగ్గరపడుతున్న తరుణంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు చర్యలపై ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులను ఎందుకు నిర్మించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలని ఆదిశ్రీనివాస్ అన్నారు. అధికారం పోవడానికి ఏడాది ముందు టిమ్స్ హాస్పిటల్ కోసం టెండర్లు పిలిచారు. కానీ మా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వీటిపై ప్రత్యేక దృష్టి సారించడంతో 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం విషయంలో హరీష్ రావు ఆరోపణలు నిజం కాదని ఆయన తేల్చారు. విదేశాల నుంచి ఆధునిక వైద్య పరికరాలు రావాల్సి ఉండటంతో కొంత సమయం పడుతోంది. కానీ పేరు కోసం హడావుడిగా ప్రారంభం చేయాలని మాకు ఉద్దేశం లేదు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతోనే ప్రజలకు అందించబోతున్నాం అని వివరించారు. ఉస్మానియా వర్షాల్లో మునిగిపోయినా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. కానీ మా సీఎం గోషామహల్‌లో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే పనులు మొదలుపెట్టిందని చెప్పారు. అలాగే వరంగల్‌లో ఎంజిఎం ఆస్పత్రి నిర్మాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించినట్లు తెలిపారు. త్వరలోనే ఆ ఆస్పత్రిని కూడా ప్రారంభించబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీని మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీనే. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలను పేదలకు అందిస్తున్నాం అని గుర్తు చేశారు.

# స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

### జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు



సభ్యులుతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.-----

# అమెరికాలో దుండగుడి కాల్పులు

### హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి

### సిఎం రేవంత్ దిగ్భ్రాంతి..హరీష్ రావు పరామర్శ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్÷-లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.



# మరోమారు హైడ్రా దూకుడు

### కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత

### హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా

### దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి

హైదరాబాద్,

భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించండం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. చెప్పుకొచ్చారు.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

## ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ**

జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# దగ్గు సిరప్‌ల దారుణం

## కేసన్స్ ఔషధాలపై నిషేధం

## దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్,**

కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య–ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# భాగ్‌సవారితో ముగిసిని బ్రహ్మోత్సవ వేడుక

## ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ

**తిరుమల,**

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి,



పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.




# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

## ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి

## చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం

**న్యూఢిల్లీ,**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్– చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్– ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ –ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ–గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ– షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ– ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు– ఢిల్లీ, గ్వాంగ్జౌ– కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ఃూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్– చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై –ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

## ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

## గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం

## అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు


## రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్

**విజయవాడ,**





ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నరు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయి ంచామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞనానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదేశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

## పెదనాన్న లైంగిక వేధింపులు..యువతి ఆత్మహత్య

**మేడ్చల్,**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో పెద్దనాన్న లైంగికంగా వేధించడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. కొంపల్లిలోని పోచమ్మగడ్డలో ఓ విద్యార్థిని ఇంటర్ సెకండియర్ చదువుతోంది. సొంత పెద్దనాన్న నుంచి లైంగిక వేధింపులు ఎక్కువ కావడంతో ఆ యువతి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారేపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌కు రాజీనామా

**ఖమ్మం,**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి(కారేపల్లి)మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అదెర్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించారు. మండల కేంద్రంలోని నివాసంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు,ఆధిపత్య పోరు,స్థానిక నాయకత్వ సమన్వయ లోపం కారణమన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం లేకపోవడం,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరులలో తాను ఒకదానినని కాబట్టి తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ ఐన కారేపల్లి సర్పంచ్ గా పంచాయతీ అభివృద్ధికి నా వంతు కృషి చేశానన్నారు. ముఖ్యంగా మండల కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాల వల్లే తాను పార్టీ మారుతున్నట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ పార్టీలో చేరేది మరి కొద్ది రోజుల్లో చెప్తానని వెల్లడించారు.

## ఇక వెంటనే చెక్ క్లీయరెన్స్

**ఆర్‌బిఐ సూచనలతో బ్యాంకుల అమలు**

**నేటి నుంచే అమల్లోకి కొత్త విధానం**

**ముంబై,**

చెక్కు వినియోగదారుకలు ఆర్‌బిఐ శుభవార్త చెప్పింది. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులొచ్చాయి. ఈ క్రమంలో చెక్‌ల క్లీయరెన్స్‌ను కూడా గంటల్లో పరిష్కరించే వ్యవస్థ ఆందుబాటులోకి వచ్చింది. శనివారం నుంచి ఇక చెక్ క్లీయరెన్సులు వెంటలనే అమలవుతాయి. ఏదైనా చెక్కు క్లియర్ అవ్వాలంటే ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇకపై ఈ సమయం గణనీయంగా తగ్గనుంది. అక్టోబర్ 4 నుంచి కొన్ని గంటల్లోనే చెక్కు క్లియర్ కానుంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు శనివారం నుంచి దీన్ని అమలు చేయనున్నాయి. చెక్కులు క్లియర్ చేయడానికి అయ్యే సమయాన్ని గంటల వ్యవధిలోకి తగ్గించేందుకు ఆర్‌బీఐ కంటిన్యూస్ క్లియరింగ్ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో చెక్కు సమర్పించిన గంటల వ్యవధిలోనే క్లియర్ అవుతుంది. ఈ విధానంలో వ్యాపార వేళల్లో చెక్కుల స్కానింగ్, సమర్పణ, క్లియరింగ్ అనేవి నిరంతరాయంగా సాగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు చెక్కులు సమర్పించవచ్చు. సాయంత్రం 7 గంటల్లోపు క్లియర్ అవుతాయి. అంటే చెక్కు ఉదయం డిపాజిట్ చేస్తే అదే రోజు సాయంత్రానికల్లా నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ అయిపోతుంది. సంబంధిత చెక్కును ఆమోదించడమో, తిరస్కరించడమో ఏదైనా సరే సాయంత్రం ఏడుకల్లా జరిగిపోవాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. మొత్తం రెండు దశల్లో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేజ్-1లో భాగంగా సాయంత్రం 7 గంటల్లోపు గడువు నిర్దేశిరచగా.. ఫేజ్-2లో కేవలం మూడు గంటల్లోనే చెక్కు క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో దశ ప్రారంభమవుతుంది. అంటే బ్యాంకు పనివేళల్లో ఎప్పుడు చెక్కు సమర్పించినా మూడు గంటల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. అంటే ఉదయం 10 గంటలకు చెక్కు సమర్పిస్తే మధ్యాహ్నం ఒంటిగంటకల్లా దాన్ని బ్యాంకులు క్లియర్ చేయాల్సి ఉంటుందన్నమాట. దీనికోసం మునుపటిలా రోజులతరబడి వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.

## పాక్ ఆక్రమి కాశ్మీర్‌లో మిన్నంటిన నిరసనలు

**ప్రత్యేక దేశం కోసం ప్రజల డిమాండ్**

**8మందితో కమిటీ వేసిన పాక్ ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,**

పాక్ ఆక్రమిత కశ్మీర్ తీవ్ర ఉద్రిక్తతలతో అల్లకల్లోలంగా మారింది. లోయంతా ప్రత్యేక దేశం డిమాండ్లు పెల్లుబికుతున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన పాకిస్తాన్ ప్రభుత్వం హుటాహుటీన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 8 మంది సభ్యులతో కమిటీని ముజఫరాబాద్‌కు పంపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చర్చల మార్గమే మంచిదని షెహబాజ్ ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. బృందంలో అహసన్ ఇక్బాల్, అమిర్ ముఖ్తార్, రాజా పర్వేజ్ అష్రఫ్‌లు కీలక సభ్యులుగా ఉన్నారు. పాక్ పాలిత కశ్మీర్లో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని షరీఫ్, పారదర్శక పరిశోధనకు ఆదేశించారు. ఈ అల్లర్లు ఆర్థిక అసంతృప్తి, రాజకీయ అణచివేతలకు వ్యతిరేకంగా ఈ స్థితికి చేరాయని ప్రధాని నమ్ముతున్నట్టు తెలుస్తోంది. ఇలా ఉండగా, పాక్ దళాలతో జరిగిన తాజా ఘర్షణల్లో ఇప్పటి వరకూ 10 మందికి పైగా స్థానిక ప్రజలు మరణించారు. డజన్ల కొద్దీ జనం తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే నిన్న ముజఫరాబాద్‌లో సివిల్ సొసైటీ అలయన్స్‌తో ప్రభుత్వ బృందం ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. శుక్రవారం కూడా చర్చలు కొనసాగుతున్నాయి.

## విండోస్ 10కు కాలం చెల్లినట్లే

**14 నుంచి అందుబాటులోకి**

**విండోస్ 11 వర్షన్**

**కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదని హెచ్చరిక**

**న్యూఢిల్లీ,**

కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మైక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్సెటెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

## కెనడాలో భారతీయ సినిమాల నిలిపివేత

**టోరంటో,**

వరుస దాడులు జరుగుతోన్న నేపథ్యంలో కెనడాలోని ఓ థియేటర్‌లో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేశారు. భారతీయ సినిమాలు ప్రదర్శితమవుతోన్న సమయంలోనే ఈ దాడులు జరుగుతున్నాయని అందుకే వాటి ప్రదర్శనను రద్దు చేస్తున్నామని థియేటర్ యాజమాన్యం తెలిపింది. కెనడాలోని ఓక్‌విల్లే ప్రాంతంలో ఫిల్మ్.కా థియేటర్‌లో వారం రోజుల వ్యవధిలోనే రెండుసార్లు దాడులు జరిగాయి. దీంతో భారతీయ సినిమాల ప్రదర్శనను నిలిపివేసింది. ఆ సినిమాల్లో 'కాంతార చాప్టర్ 1', 'ఓజీ' కూడా ఉండడంతో వాటిని కూడా ప్రదర్శించడం లేదని యాజమాన్యం తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 25న మొదటిసారి దాడి జరిగింది. ఇద్దరు అనుమానితులు హాలుకు నిప్పు అంటించే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే మంటలను ఆర్పారు. దీంతో పెద్దగా నష్టం జరగకపోవడంఓ ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా అక్టోబర్ 2న మరో దాడి జరిగింది. తెల్లవారుజాము ప్రాంతంలో ఒక అనుమానితుడు థియేటర్ ప్రవేశద్వారం వద్ద కాల్పులు జరిపాడు. దీంతో యాజమాన్యం సినిమాలను నిలిపివేసింది. ఈ దాడుల వెనక ఖలిస్థానీ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు థియేటర్ యాజమాన్యం అనుమానిస్తోంది. అయితే పోలీసులు మాత్రం ఈ విషయాన్ని నిర్ధరించలేదు. కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదులు (ఐఠజ్జీ÷తిబబిజీనితి ఉసనీబూబ) వాంకోవర్‌లోని భారత్ (ఎనిటతిజీ) కాన్సులేట్‌ను సీజ్ చేస్తామంటూ ఇటీవల బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో ఈ థియేటర్ దాడుల వెనక కూడా వారి హస్తం ఉండి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

## ఐసన్ హోవర్ కత్తిపై ట్రంప్ కన్ను

**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహానికి గురయితే అంతే సంగతులు అన్నది నిరూపిస్తున్నారు. తాజాగా ఓ మ్యూజియం ఉద్యోగిపై వేటు వేశారు. ఆయన కన్ను ఓ మ్యూజియంలోని పురాతన కత్తిపై పడింది. దానిని ఐరోపాలోని ఓ రాజుకు బహూకరించాలనుకొని.. కత్తి పంపించమని ఆ మ్యూజియంకు కబురుపెట్టారు. ఆ మ్యూజియం నిర్వాహకుడు అది అమెరికా చారిత్రక సంపద అని, తాను ఇవ్వనని తేల్చిచెప్పాడు. అంతే.. ఉద్యోగంలో ఉంటావా.. పీకిపారేయాలా అని ట్రంప్ కార్యవర్గం నుంచి ఫోనొచ్చింది. అయినా సరే నిర్వాహకుడు ఆ కత్తి కోసం తన ఉద్యోగాన్నే వదులు కొన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెల బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. ఈసందర్భంగా అక్కడి రాజు చార్లెస్‌కు బహూకరించేందుకు ప్రెసిడెంట్ డ్వైట్ డి ఐసన్‌హోవర్ లైబ్రరీ అండ్ మ్యూజియంలో పురాత ఖడ్గాల కలెక్షన్ నుంచి ఒక దానిని రాజుకు ఇవ్వాలని భావించారు. దీంతో విదేశాంగశాఖ రంగంలోకి దిగి ఆ కత్తిని అప్పగించాలని కోరింది. వాస్తవానికి ఆయన కోరిన ఖడ్గం ఐసన్‌హోవర్‌కు 1947లో బహుమతిగా లభించింది. అప్పట్లో ఆయన అమెరికాకు చీఫ్ ఆఫ్ ది ఆర్మీగా పనిచేసేవారు. అప్పటి హాలెండ్ రాణి విల్‌హెల్మిన దానిని బహూకరించారు. దీంతో ఆ ఖడ్గాన్ని ట్రంప్‌నకు అప్పగించేందుకు లైబ్రరీ నిరాకరించింది. అది అమెరికా ప్రజల ఆస్తి అని తేల్చిచెప్పింది. దీంతో చేసేదిలేక.. మెలానియా ట్రంప్ అలాంటి ఖడ్గం నమూనాను బ్రిటన్ రాజు చార్లెస్ కు బహూకరించారు. ఆ పర్యటనను ముగించి తిరిగివచ్చాక సదరు లైబ్రరీ డైరెక్టర్ టోడ్డ్ ఆరింగ్టన్‌కు వేధింపులు మొదలయ్యాయి. ట్రంప్ కార్యవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు చెలరేగాయి. దీనిని ఆరింగ్టన్ ఖండించారు. తాను తప్పుగా ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. అయితే ఇటీవల ఆయనకు ఉన్నతాధికారులు ఫోన్ చేసి రాజీనామా చేయాలని లేకపోతే తొలగిస్తామని తేల్చిచెప్పారు. దీంతో ఆరింగ్టన్ రాజీనామా చేశారు. తనకు చరిత్ర, ఉద్యోగం అంటే చాలా ఇష్టమని ఆయన వాపోయారు. ఐసన్‌హోవర్ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్ర సేనలకు ఐరోపాలో సుప్రీం కమాండర్‌గా వ్యవహరించారు. 1953 నుంచి 1961 వరకు అమెరికా అధ్యక్షుడిగా పనిచేశారు.

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్**

**అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు**

**మాస్కో,**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## నేపాల్ బౌలర్ల ధాటికి కుప్పకూలిన వెస్టిండీస్

నేపాల్ నిర్ణీత ఓవర్లలో 173 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఆరంభంలో అకీల్ హొసేన్, కైల్ మేయర్స్ దెబ్బకు తడబడినప్పటికీ, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా చెరో హాఫ్ సెంచరీ సాధించి జట్టును ఆదుకున్నారు. అనంతరం 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్, నేపాల్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసింది. కేవలం 83 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. నేపాల్ బౌలర్ మహమ్మద్ ఆదిల్ ఆలం నాలుగు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. ఇది టీ20 క్రికెట్‌లో ఒక అసోసియేట్ జట్టు చేతిలో పూర్తిస్థాయి సభ్యత్వ జట్టు నమోదు చేసిన అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. గతంలో 2014లో నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ 88 పరుగులకు ఆలౌట్ అయిన రికార్డును ఇది బద్దలు కొట్టింది. మ్యాచ్ అనంతరం నేపాల్ ఆటగాడు ఆసిఫ్ షేక్ మాట్లాడుతూ, "ఈ పిచ్‌పై 160 పరుగులు మంచి స్కోరని భావించాం. నెమ్మదిగా ఆడి భాగస్వామ్యం నిర్మించాలనుకున్నాం, అదే చేశాం. మా దేశంలో క్రికెట్ ఒక పండుగలాంటిది. మాకు మద్దతు ఇచ్చే అభిమానులకు కృతజ్ఞతలు. సిరీస్‌ను 3-0తో గెలవాలని అనుకుంటున్నాం" అని తెలిపాడు. విండీస్ కెప్టెన్ అకీల్ హొసేన్ మాట్లాడుతూ, నేపాల్ విజయాన్ని ప్రశంసించాడు. నేపాల్‌పై సులువుగా గెలుస్తామని అందరూ అనుకున్నారని, కానీ వారు బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించారన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# భారీ ఆధిక్యం దిశగా భారత్

## రాహుల్, జురేల్, జడేజా సెంచరీలు

## విండీస్ పై పూర్తి ఆధిపత్యం

## 162 పరుగులకే విండీస్ ఆలౌట్

## అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో తొలి టెస్ట్

## వెస్టిండీస్‌పై నిప్పులు చెరిగిన సిరాజ్..

ఈ మ్యాచ్?లో జడ్డు సెంచరీతో అదరగొట్టాడు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టిన జడ్డూ, మరోసారి తన ఫామ్ చాటుకున్నాడు. ఈ క్రమంలోనే అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్స్?లు బాదిన భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో కరేబియన్ బౌలర్ జోమెల్ వారికన్ వేసిన బంతి, జడేజా అద్భుతమైన సిక్స్?గా మలిచాడు. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో 78వ సిక్స్. ఎంఎస్ ధోని కూడా టెస్టుల్లో 78 సిక్సర్లే సాధించాడు. ఆ తర్వత మరో సిక్స్?తో ధోనిని అధిగమించాడు. ప్రస్తుతం జడ్డూ 79 సిక్స్?లతో ఉన్నాడు. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (88 సిక్స్?లు), రిషభ్ పంత్ (90 సిక్స్?లు), వీరేంద్ర సెహ్వాగ్ (91 సిక్స్?లు) మాత్రమే జడేజా కంటే ముందున్నారు. వీరిలో రిషభ్ పంత్ ఒక్కడే ఇప్పటికీ టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. అయితే, ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో గాయపడిన పంత్, ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌లో ఆడటం లేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్ అద్భుత శతకంతో సత్తా చాటాడు. మొదటి రోజు అర్ధశతకం పూర్తి చేసిన అతడు, రెండో రోజు లంచ్‌కు కొద్ది నిమిషాల ముందు 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. 190 బంతుల్లో అతడు సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్?లో 12 ఫోర్లు ఉన్నాయి. టెస్టుల్లో అతడికిది 11వ సెంచరీ. కానీ స్వదేశంలో మాత్రం రెండో శతకమే. ఇంతకుముందు 2016లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. అయితే, లంచ్ తర్వాత బ్యాటింగ్‌కు తిరిగి వచ్చిన రాహుల్, ఒక్క పరుగు కూడా జోడించకుండా పెవిలియన్‌కు చేరాడు. అంతకుముందు, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 100 బంతుల్లో 50 పరుగులు చేశాడు. అంతకుముందు టాస్ నెగ్గిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ భారత బౌలర్లు తొలి ఇన్నింగ్స్?లో విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు.



దీంతో విండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జస్టిన్ గ్రేవ్స్ (32 పరుగులు) టాప్ స్కోరర్. ఓపెనర్లు జాన్ కాంమెల్ (8), చందర్?పాల్ (0) స్వల్ప స్కోర్లు చేశారు. అలిక్ (12), బ్రెండన్ కింగ్ (13), రోస్టన్ ఛేజ్ (24), షయ్ హోప్ (26), పెర్రి (11), వారికన్ (8), లేన్ (1) అందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4, జస్ప్రీత్ బుమ్రా 3, కుల్దీప్ 2, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్లు దక్కించుకున్నారు.మిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. టాస్ ఓడి బౌలింగ్‌కు దిగిన టీమిండియాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. తన తొలి స్పెల్‌లోనే సిరాజ్ 3 వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. దాంతో సిరాజ్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురుస్తోంది. సిరాజ్ ధాటికి వెస్టిండీస్ 90 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. సిరాజ్‌తో పాటు కుల్దీప్ యాదవ్, బుమ్రా చెరో వికెట్ తీసారు. ఈ మ్యాచ్ ఆరంభంలోనే తేజ్‌నారాయణ్ చందర్‌పాల్(0)ను సిరాజ్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే జాన్ కాంప్‌బెల్(8)ను జస్ప్రీత్ బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన బ్రాండన్ కింగ్(13)ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేసిన సిరాజ్.. ఆచితూచి ఆడిన అలిక్ అథనాసియస్(12)ను క్యాచ్ ఔట్‌గా వెనక్కిపంపాడు. అతను కొట్టిన షాట్ నేరుగా స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ చేతిలో పడింది.దాంతో వెస్టిండీస్ 42 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రోస్టన్ ఛేజ్(22 బ్యాంటింగ్) షైహోప్(26) ఆచితూచి



ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. 48 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పిన్నర్లను రంగంలోకి దించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకున్న కుల్దీప్ యాదవ్ తన రెండో ఓవర్‌లోనే షైహోప్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ అనంతరం అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఇంగ్లండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన సిరాజ్.. అదే జోరును సొంతగడ్డపై కొనసాగిస్తున్నాడు. సొంతగడ్డపై సిరాజ్ రాణించలేడనే విమర్శలను తుడిచిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా 2-2తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శనతో టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ పర్యటనలో అతను ఐదు టెస్ట్‌లు ఆడి 23 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్5 వికెట్ల ఘనతను అందుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుతం సిరాజ్ వికెట్లకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# చరిత్ర సృష్టించిన సిరాజ్

భారత్- వెస్టిండీస్ మధ్య అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ చరిత్ర సృష్టించాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్?ను భారత్ బౌలర్లు తీవ్రంగా దెబ్బకొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ నాలుగు కీలక వికెట్లు పడగొట్టి, కరేబియన్ జట్టు టాప్ ఆర్డర్‌ను చాప చుట్టేశాడు. ఈ అద్భుత ప్రదర్శనతో 2025 క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు (31 వికెట్లు) సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియా బౌలర్లు మిచెల్ స్టార్క్ (29 వికెట్లు), నాథన్ లైయన్ (24 వికెట్లు), వెస్టిండీస్ పేసర్ షామర్ జోసెఫ్ (22 వికెట్లు)లను వెనక్కి నెట్టాడు. సిరాజ్ ఇటీవలి కాలంలో





టీమ్‌ఇండియా బౌలింగ్ దళంలో కీలక ఆటగాడిగా మారాడు. కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను ఆటలోకి రానీయకుండా చేయడంలోనూ, క్రీజులో స్థిరపడిన ఆటగాళ్లను తన వేగవంతమైన బౌలింగ్‌తో పెవిలియన్‌కు చేర్చడంలోనూ సిద్ధహస్తుడిగా నిరూపించుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా



గైర్హాజరీలో బౌలింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో సిరాజ్ అసాధారణ ప్రదర్శన కనబరిచాడు. ముఖ్యంగా ఐదో టెస్టులో జట్టు విజయం సాధించి సిరీస్‌ను సమం చేయడంలో అతడి పాత్ర కీలకంగా నిలిచింది. ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌లోనూ తన నాలుగు వికెట్లతో మ్యాచ్‌ను భారత్ వశం చేసుకునేలా చేశాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో సిరాజ్ తన స్థాయిని మరోసారి చాటాడు. టీమ్ ఇండియాకు టెస్టు ఫార్మాట్‌లో విజయాలను అందిస్తూ బౌలింగ్ రీతిలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాడు.

# చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా..

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. టెస్ట్‌ల్లో సొంతగడ్డపై అత్యంత వేగంగా 50 వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా జవగళ్ శ్రీనాథ్‌తో సమంగా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలో అతను కపిల్ దేవ్ రికార్డ్‌ను అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో మూడు వికెట్లు తీయడం ద్వారా బుమ్రా ఈ ఫీట్



సాధించాడు.బుమ్రా, జవగళ్ శ్రీనాథ్ 24 ఇన్నింగ్స్‌ల్లో సొంతగడ్డపై 50 టెస్ట్ వికెట్లు సాధించారు. కపిల్ దేవ్ 25 ఇన్నింగ్స్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. అయితే సొంతగడ్డపై బుమ్రాదే అత్యుత్తమ యావరేజ్ కావడం విశేషం. 17 యావరేజ్‌తో బుమ్రా 50 వికెట్లు పడగొట్టగా.. రిచీ



బెనాడ్ 18.38 యావరేజ్‌తో బుమ్రా తర్వాతి స్థానంలో ఉన్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 200 వికెట్ల మైలురాయి అందుకునేందుకు బుమ్రా దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం అతను 173 వికెట్లతో నిలిచాడు. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో అతను ఈ మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ ఇన్నింగ్స్ రెండు సెషన్లలోనే ముగిసింది.



# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

### వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే

### ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది

### అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం

### వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం

### జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

**రాయ్‌పూర్, అక్షరకలం ప్రతినిధి**

నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

### ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి

### లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీష్ రావు హెచ్చరిక

### పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷-లోర్లు మాత్రమే వేశారు.





బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

### తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం

### రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం

### మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు

**చెన్నై,**

తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో వర్షం

### హెచ్చరిక జారీ చేసిన విపత్తు నిర్వహణ సంస్థ

### పలు జిల్లాల్లో వర్షంతో ఏరులైన వరద

### తిరుమలలో భారీ వర్షం..తడిసి ముద్దయిన భక్తులు

### పీలేరులో అత్యధిక వర్షపాతం నమోదు

**అమరావతి,**

ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్, అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉధృతి వల్ల పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ డివిజన్, జియ్యమ్మవలస మండలం బాసంగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. దీంతో ఇళ్లు, పాఠశాల తరగతి గదుల్లో నీరు చేరి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితియ నెలకొంటోంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలు తెలుసుకోడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అధికారులు నిర్వాసిత గ్రామాలను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు నాగావళి నది ఉప్పొంగింది. సిగడం మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో శ్రీకాకుళం-తాడివలస వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు ఇంజిన్ ఎంతకీ స్టార్ట్ అవకపోవడంతో జేసీబీ సాయంతో బస్సును వరద నీటి నుంచి బయటకు తీశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏటా వర్షాకాలంలో రైల్వే అండర్‌పాస్ లోకి వరద నీరు చేరుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వరద ప్రవాహం ఊరును చుట్టుముట్టడంతో రాకపోకలు సాగించేందుకు ఆ గ్రామస్థులకు తాడే దిక్కైంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో.. స్థానికులు తాడు సాయంతో వరదలో ఈదుకుంటూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల రహదారులు జలమయం అయ్యాయి. మధురానగర్, సత్యనారాయణపురం, అశోక్ నగర్, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం, వెస్ట్ చర్చి, ఎన్టీఆర్ కూడలి, కొర్లగుంట, లీలామహల్ కూడలితో పాటు పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పలుచోట్ల మ్యాన్‌హోల్స్ పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తిరుమలలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వాన రావటంతో దర్శనానంతరం గదులు, లడ్డూ విక్రయాశాలకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్ష ప్రభావంతో తిరుమల కొండపై చలి తీవ్రత పెరిగింది. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బస్టాండ్ ఆవరణలో మోకాళ్ల లోతు వరకు వాన నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల్లోకి సైతం వాన నీరు చేరింది. దీంతో ప్రయాణికులు కుర్చీల్లో కూర్చోలేకపోతున్నారు. శనివారం ఉదయం పీలేరు పట్టణంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మీరాబాయి అద్భుతం

వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్?లో భారత స్టార్ మహిళా వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను అద్భుత ప్రదర్శన చేసింది. 48 కిలోల విభాగంలో మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకుంది. నార్వేలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీలో మీరాబాయి చాను మొత్తం 199 కిలోల( స్నాచ్ లో 84 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 115 కిలోలు) బరువు ఎత్తింది. గతంలో రెండు సార్లు మెడల్ సాధించిన ఈ టోర్నమెంట్?లో ఇప్పుడు మరోసారి అదరగొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో స్వర్ణాన్ని కోల్పోయి, వెండి పథకంతో ముగించింది. మీరాబాయి స్నాచ్‌లో తన మొదటి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తింది. అయితే, తర్వాత రెండు లిఫ్ట్‌లను 87 కిలోల వద్ద తడబడింది. దీంతో ఆమె పోడియం ఫినిషింగ్ కోసం పోటీలో ఉండటానికి క్లీన్ అండ్ జర్క్‌లో 110 కిలోలకు పైగా వెయిట్? చేయాల్సి వచ్చింది. అయితే మీరాబాయి క్లీన్ అండ్ జర్క్‌లో రాణించింది. 109 కిలోల బరువుతో ప్రారంభించి, 112 కిలోలకు మెరుగుపడి, 115 కిలోల లిఫ్ట్‌తో ముగించింది. ఈవిధంగా ఆమె మొత్తం 199 కిలోల బరువు ఎత్తి సిల్వర్? సొంతం చేసుకుంది. ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్-గమ్ 213 కిలోలు ఎత్తి వరల్డ్ రికార్డు సాధించి, గోల్డ్? మెడల్?ను గెలుచుకుంది. మీరాబాయికి 2022 ఎడిషన్‌లో విజయం తర్వాత ప్రస్తుతమిది రెండో సిల్వర్? మెడల్?. మొత్తం మీద, ఈ ఈవెంట్‌లో ఇది మీరాబాయ్?కు మూడో పతకం. 2017లో జరిగిన ఈ ఈవెంట్‌లో ఆమె బంగారు పతకాన్ని సాధించింది. ఓవరాల్‌గా ఆమెకు ఇది 14వ ఇంటర్?నెష్నల్? మెడల్?. తన ఖాతాలో 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, కామన్వెల్త్ క్రీడల్లో మూడు పతకాలు (2018, 2022లో స్వర్ణం, 2014లో రజతం), కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో అయిదు (నాలుగు స్వర్ణాలు, ఒక రజతం), 2020 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఒక బ్రాంజ్? పతకం, 2016 దక్షిణాసియా క్రీడల్లో ఒక గోల్డ్? ఉన్నాయి. లవ్‌ప్రీత్ సింగ్, గతంలో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత వెయిట్‌లిఫ్టర్‌గా, ఇప్పుడు పురుషుల బృందానికి నాయకత్వం వహిస్తున్నాడు. అజిత్ నారాయణ, అజయ్ బాబు వల్లూరి ఇద్దరూ కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు గెలిచిన విజయవంతమైన క్రీడాకారులు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

### భూసేకరణ ద్వారా అవసరమైన భూముల సేకరణ

### అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం

### ప్రకాశం బ్యారేజీ , దివిసీమ వద్ద వీక్ బండ్స్ మరమ్మత్తులు

### కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,**

రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినేట్ వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981- 1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఎ÷-లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురం- ఉరవకొండ వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నిర్వాహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఏపీలో స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వివరించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ది చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు. సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్పీవీయాకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. దాన్ని సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం.



## నానితో సినిమాకు క్లాప్ కొట్టిన ఓజి దర్శకుడు సుజిత్

ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు.







## మన శంకర వరప్రసాద్‌గారులో ఉదిత్ నారాయణ్ పాట


కమర్షియల్ హంగులతో చక్కటి వినోదాన్ని పంచే దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' తీసి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక ఇందులోని 'గోదారి గట్టుమీద' పాటను రమణ గోగులతో పాడించి నేటి యువతరాన్ని సైతం కట్టిపడేశారు. ఇప్పుడు అలనాటి క్రేజీ గాయకుడు ఉదిత్ నారాయణ్‌తో మేజిక్ క్రియేట్ చేసేందుకు అనిల్ రావిపూడి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమాను తీసుకొచ్చేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉదిత్ నారాయణ్‌తో ఓ పాట పాడిస్తున్నారు. 90 దశకం చివరిలో 2000 సంవత్సరం తర్వాత వచ్చిన తెలుగు సహా ఇతర భాషల్లో ఉదిత్ నారాయణ్ స్వరం శ్రోతలను ఓ ఊపు ఊపేసింది. మరీ ముఖ్యంగా తెలుగులో ఆయన పాటలకు విశేషమైన క్రేజ్ ఉండేది. చిరంజీవి నటించిన చిత్రాల్లోని 'రామ్మా చిలకమ్మా..', 'కైకలూరి కన్నె పిల్ల..', 'వానా వానా వెన్నెల వానా...' వంటి పాటలను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. అవి ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. ఇప్పుడు మరోసారి 'మీసాల పిల్ల' అంటూ తన స్వరంతో అలరించబోతున్నారు.

## జాతీయ అవార్డులపై విమర్శలు సరికాదు: రాణిముఖర్జీ

ఇటీవల మొదటిసారి నేషనల్ అవార్డును అందుకున్న బాలీవుడ్ నటి రాణీ ముఖర్జీ ,జాతీయ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఆ పురస్కారాలు ప్రకటించినప్పుడు కొన్నిసార్లు వచ్చే విమర్శలపై స్పందించారు. అవార్డులు ప్రకటించినప్పుడు ఎవరైనా ప్రశ్నిస్తే వాటి విలువ తగ్గిపోతుందన్నారు. 'దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. మనకు నేషనల్ అవార్డు ప్రకటించినప్పుడు ప్రేక్షకులు కూడా మనం దానికి అర్హులమని భావిస్తే వచ్చే సంతోషం మాటల్లో చెప్పలేం.





## ఆనాడు ఒక్క షో ప్రదర్శన కోసం కష్టపడ్డా

### కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2012లో 'తుగ్లక్' అనే సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రిషబ్ శెట్టి నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారి 2016లో 'రిక్కీ' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఆ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది.

## రాజుగారి గది 4: శ్రీచక్రం ఆరేళ్ల గ్యాప్ తరవాత ఓంకార్ ప్రకటన

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్,



# కొత్త జెర్సీతో టీమ్?ఇండియా

భారత క్రికెట్‌లో కొత్త శకం మొదలైంది. అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమ్ఇండియా ఆటగాళ్లు తొలిసారి తమ కొత్త స్పాన్సర్ అయిన అపోలో టైర్స్ లోగో డిజైన్?తో ఉన్న జెర్సీలను ధరించి బరిలోకి దిగారు. ఈ మార్పు క్రికెట్ ప్రియుల్లో ఆసక్తి రేకెత్తించింది. ఇప్పటివరకు టీమ్ఇండియా జెర్సీలపై కనిపించిన డ్రీమ్11 లోగో మాయమై, ఇప్పుడు అపోలో టైర్స్ లోగో కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ గేమింగ్ సంబంధిత అంశాలపై పార్లమెంటులో ఆమోదం పొందిన బిల్లుతో దేశంలో గేమింగ్ రంగంపై నియంత్రణలు బలపడాయి. ఈ నేపథ్యంలో డ్రీమ్11 సంస్థ బీసీసీఐతో రూ.358 కోట్ల ఒప్పందాన్ని మధ్యలోనే విరమించుకుంది. దీంతో బీసీసీఐ స్పాన్సర్ లేకుండా ఆసియా కప్‌లో జట్టు బరిలోకి దిగడం విశేషం. డ్రీమ్11 తొలుత 3 ఏళ్ల పాటు ఒక్కో మ్యాచ్‌కు రూ.4 కోట్లు చెల్లిస్తూ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాత్కాలిక నిర్ణయం తీసుకొని కొత్త స్పాన్సర్ కోసం బిడ్లు ఆహ్వానించింది. ఈ బిడ్డింగ్ ప్రక్రియలో అపోలో టైర్స్ విజేతగా నిలిచి, భారత జట్టు అధికారిక స్పాన్సర్‌గా ఎంపికైంది. నూతన ఒప్పందం ప్రకారం, అపోలో టైర్స్ బీసీసీఐకి ప్రతి మ్యాచ్‌కు రూ.4.5 కోట్లు చెల్లించనుంది. మొత్తంగా ఈ ఒప్పంద విలువ రూ.579 కోట్లు కాగా, ఇది 2028 మార్చి వరకు అమలులో ఉండనుంది. ఈ కాలవ్యవధిలో భారత్ ఆడే 121 ద్వైపాక్షిక మ్యాచ్‌లు, 21 ఐసీసీ మ్యాచ్‌లలో అపోలో టైర్స్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. పురుషులూ, మహిళలూ %-% రెండు జట్ల జెర్సీలపై ఈ కంపెనీ లోగో స్పష్టంగా కనిపిస్తుంది. అయితే గువాహటి వేదికగా ఇటీవల జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లో టీమ్ఇండియా మహిళా జట్టు అపోలో టైర్స్ లోగో లేని జెర్సీలతో బరిలోకి దిగిన విషయం గమనార్హం. అధికారికంగా ఒప్పందం ఇంకా అమల్లోకి రాలేదన్న అనుమానాలు వెలువడ్డాయి. ఇక వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ అనంతరం టీమ్ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఇందులో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ నుంచి అపోలో టైర్స్ పూర్తి స్థాయిలో తమ స్పాన్సర్‌షిప్‌ను కార్యరూపం దాల్చనుంది. ముమ్ముందు జరగబోయే అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లలో టీమ్ఇండియా అపోలో టైర్స్ బ్రాండ్ ప్రతినిధిగా కనిపించనుంది. కొత్త స్పాన్సర్‌తో భారత జట్టుకు కొత్త రూపం లభించిందనటంలో ఎలాంటి సందేహం లేదు. అపోలో టైర్స్‌తో బీసీసీఐ ఒప్పందం దేశీయ బ్రాండ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు, జట్టుకు ఆర్థికంగా బలాన్ని కూడా అందించనుంది. కాగా, పది నెలల సుదీర్ఘ విరామం తర్వాత సొంతగడ్డపై టీమ్ఇండియా టెస్టు మ్యాచ్ ఆడుతోంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో తొలి టెస్టు నేటినుంచి ప్రారంభమైంది. వెస్టిండీస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ మొదట బౌలింగ్ చేస్తోంది. ఇద్దరు ప్రధాన సీమర్లు జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్‌తో టీమ్ఇండియా బరిలో దిగింది.

# కేఎల్ రాహుల్ కొత్త మైలురాయి

భారత టెస్ట్ జట్టు ఓపెనర్ కేఎల్ రాహుల్ తన అద్భుతమైన ఫామ్‌ను మరోసారి నిరూపించుకున్నాడు. అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో నిలకడగా రాణించడం ద్వారా 2025లో టెస్ట్ క్రికెట్లో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొత్త మైలురాయిని చేరుకున్నాడు. ఈ సెంచరీతో కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌కు చెందిన బెన్ డకెట్‌ను వెనక్కి నెట్టేశాడు. ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్, కేఎల్ రాహుల్ ఇద్దరూ పరుగుల వేటలో పోటీ పడ్డారు. అహ్మదాబాద్ టెస్ట్ ప్రారంభానికి ముందు 2025లో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ల జాబితాలో డకెట్ 602 రన్స్‌తో మొదటి స్థానంలో ఉన్నాడు. అయితే వెస్టిండీస్‌పై రాహుల్ అద్భుతమైన సెంచరీ సాధించడంతో, అతను మొత్తం 649 పరుగులతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో రాహుల్ ఈ ఏడాది అత్యుత్తమ టెస్ట్ ఓపెనర్ అనిపించుకున్నాడు. అహ్మదాబాద్ టెస్ట్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కేఎల్ రాహుల్ 114 బంతుల్లో 6 బౌండరీలతో 53 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో రోజు ఆటలోనూ అద్భుతంగా ఆడిన కేఎల్ రాహుల్, తన కెరీర్‌లో 11వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి తొలి వికెట్‌కు 68 పరుగులు జోడించి భారత్‌కు శుభారంభం అందించాడు. జైస్వాల్ 54 బంతుల్లో 7 బౌండరీలతో 36 పరుగులు చేసి ఔటయ్యాడు. ఓపెనర్‌గానే కాకుండా 2025 సంవత్సరంలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కూడా కేఎల్ రాహుల్ మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జింబాబ్వేకు చెందిన సీన్ విలియమ్స్ మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో లీడ్స్‌లో 137 పరుగులు, లార్డ్స్‌లో సెంచరీ సాధించిన కేఎల్ రాహుల్.. తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించడం భారత టెస్ట్ జట్టుకు గొప్ప బలంగా మారింది.

# ధోనీ సరసన జడేజా..

## టెస్టుల్లో అరుదైన ఘనత

భారత సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. టెస్టుల్లో లెజెండరీ వికెట్ కీపర్ ఎంఎస్ ధోనీ సరసన నిలిచాడు. ఈ ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్లలో ధోనీ సరసన జడ్డూ చేరాడు. తాజాగా అహ్మదాబాద్ లో జరుగుతున్న తొలి టెస్టులో 5 సిక్సర్లు కొట్టిన జడేజా.. తన కెరీర్లో 78వ సిక్సర్ ను సాధించాడు. దీంతో ధోనీ సరసన నిలిచాడు. ఈ మ్యాచ్ లో జడేజా అజేయ సెంచరీ (176 బంతుల్లో 104 బ్యాటింగ్, 6 ఫోర్లు, 5 సిక్సర్లు)తో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇక క్లాసిక్ ఫార్మాట్ లో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్, మాజీ విధ్వంసక ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. వీరిద్దరూ కెరీర్లో 90 సిక్సర్లు బాది అగ్రస్థానంలో నిలిచారు. వారి తర్వాత స్థానంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 88 సిక్సర్లతో నిలిచాడు. ఇక తొలి స్థానంలో ఉన్న పంత్ గురించి తెలిసిందే. పరిస్థితులు ఎలా ఉన్న తనదైన శైలిలో ధనాధన్ ఆటతీరుతో అభిమానులను అలరిస్తాడు. కేవలం 27వ పడిలోనే , ఆడిన 47 టెస్టుల్లోనే పంత్ ఈ ఘనత సాధించాడు. మరో మ్యాచ్ ఆడితే తనే అత్యధిక సిక్సర్లు బాదిన ఇండియన్ క్రికెటర్ గా రికార్డు సాధించడంతోపాటు వంద సిక్సర్ల మార్కును కూడా అతి త్వరలో చేరుకుంటాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఫార్మాట్ ఏదైనా కానీ, సిక్సర్లను మంచి నీళ్లు తాగినట్లుగా బాదడం సెహ్వాగ్ శైలి.. సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ సెంచరీ ఇలా మైలురాయిని సమీపించినప్పుడు కూడా సిక్సర్లు బాది, ఆ మార్కును చేరుకున్న అరుదైన ఆటగాడు సెహ్వాగ్.

# సచిన్, స్టీవ్ స్మిత్ సలహాలతోనే రాణిస్తున్నా

## టీమిండియాటెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ఇంగ్లండ్ పర్యటనలో తాను మెరుగ్గా రాణించడానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సలహాలు ఉపయోగపడ్డాయని టీమిండియాటెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు ఈ ఇద్దరి నుంచి సలహాలు తీసుకున్నట్లు జియోహాట్‌స్టార్ ఇంటర్వ్యూలో శుభ్‌మన్ గిల్ వెల్లడించాడు. ఇంగ్లండ్ పర్యటనతోనే టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్.. అటు కెప్టెన్‌గా.. ఇటు బ్యాటర్‌గా దుమ్మురేపాడు. ఐదు టెస్ట్‌ల్లో 75.40 సగటుతో 754 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు శతకాలు ఉన్నాయి. విదేశీ పిచ్‌లపై గిల్ రాణించలేడనే విమర్శలకు తన బ్యాట్‌తోనే గిల్ సమాధానమిచ్చాడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌తో మాట్లాడిన గిల్.. తన సక్సెస్ సీక్రెట్‌ను వెల్లడించాడు.'విదేశాల్లో రాణించలేదనే ఒత్తిడి నాపై ఉండేది. కానీ నా ప్రాక్టీస్, మనస్థత్వం, బ్యాటింగ్ చేస్తున్న స్థానాలపై నాకు చాలా నమ్మకం ఉంది. ఇంగ్లండ్ పర్యటనకు ముందు నేను సచిన్ సార్‌తో మాట్లాడాను. అలాగే ఐపీఎల్‌లో నాతో కలిసి ఆడిన మాథ్యూ వేడ్ ద్వారా స్టీవ్ స్మిత్ నెంబర్ తీసుకొని మాట్లాడాను. ఇద్దరూ ఒకే విషయం చెప్పారు. స్ట్రెయిట్‌గా డిఫెండ్ చేయాలి, స్క్వేర్ దిశగా పరుగులు చేయాలని సూచించారు. ముందుగా సచిన్‌తో మాట్లాడాలంటే చాలా ఆలోచించా. కానీ ఆయనతో సంభాషించాక అద్భుతమైన అనుభూతి కలిగింది. నా బ్యాటింగ్ విషయంలో ఆయన చాలా సూచనలు ఇచ్చాడు. మిడాఫ్ ఆడేటప్పుడు బంతిని స్టంప్స్ పైకి రానివ్వకుండా చూడాలన్నాడు. ఆ బంతులను స్క్వేర్ లెగ్ వైపు ఆడాలని సూచించాడు. నా బ్యాటింగ్ టెక్నిక్‌లోని లోపాలు చెప్పాడు. వాటిపై నెట్స్‌లో తీవ్రంగా ఫోకస్ పెట్టా. విపరీతంగా ప్రాక్టీస్ చేశా. మానసికంగా బలంగా ఉండాలని స్మిత్ సూచించాడు. ఇంగ్లండ్ పేసర్లను ఎదుర్కొనేటప్పుడు చాలా కీలకమని తెలిపాడు. టెస్ట్‌ల్లో చాలా ఓపికగా ఉండాలని, డ్రైవ్‌ల కోసం ప్రయత్నించకూడదని చెప్పాడు. తొలి గంటలో షాట్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా ఆడాలని తెలిపాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# స్థానిక ఎనికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసీఎంసీ రూల్స్ ను తప్పక పాటించాలి...







**- ఎం సి ఎం సి సెంటర్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్....**

**- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్....**

మెదక్, అక్టోబర్ 04 ( అక్షర కలం ):- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎం సి ఎం సి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎం సి ఎం సి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఐ డి ఓ సి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని, రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఎం సి ఎం సి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందుకెళ్లాలని సూచించారు. ఎం సి ఎం సి లో ప్రకటనలు,మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటి మరియు పరిశ్రమల శాఖామంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని కలిసి లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కు విజ్ఞప్తి చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు డా.ఆరేపల్లి రాజేందర్ :

**హైదరాబాద్: అక్టోబర్ 4, ( అక్షర కలం):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మరియు డా.ఆరేపల్లి రాజేందర్ గారు ఆధ్వర్యంలో లిడ్ క్యాప్ తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ మరియు మాదిగ మేధావుల ఫోరం భూములను కాపాడుట కొరకు తెలంగాణ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. దాదాపు గంట డిస్కషన్ జరిగింది గౌరవ మంత్రి వర్యులు అన్ని విషయాలు వివరంగా విని సానుకూలంగా స్పందించి విజ్ఞప్తి మేరకు జీవో. ఆర్ టి. 137 పెట్రోల్ బంక్ 3.5 ఎకరాల భూమి లీజు ఆపివేయడం జరిగిందని చెప్పారు. అదే విధంగా యూనిట్ మాల్ 5.16 ఎకరాల భూమి విషయం ముఖ్యమంత్రి గారితో చర్చించి లిడ్ క్యాబ్ బోర్డు పునరుద్ధరణ, బడ్జెట్ మరియు %ఎజవీణ% మార్పు తొందరలో చేస్తామని మాటిచ్చారు. లిడ్ క్యాప్ భూములను రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో వాటన్నిటికీ సంరక్షణ కు చుట్టూ ఫెన్సింగ్ ( ఇనుప కంచె ) ఏర్పాటు చేస్తామని చెప్పారు. మాదిగ ల అభివృద్ధి కొరకు మంచి అవగాహన తో ప్రస్తుత నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్దామని మీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ గారు, సామర్ల కిరణ్ అడ్వైజర్ మాదిగ మేధావుల ఫోరం, మొలుగు రాజు కన్వీనర్ తెలంగాణ చర్మకారుల జేఏసీ, మాణిక్ రావు మాలిక్ రావు సెక్రటరీ మాదిగ మేధావుల ఫోరం, గుమ్మడి సతీష్ ట్రెజరర్ తెలంగాణ చర్మకారుల జేఏసీ, సామ్యూల్ ఎంఆర్పిఎస్ మంథని నాయకులు,అమన్గల్ నగేష్, సౌలు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్‌లో రాజకీయాలు వద్దు: ఏబీ డివిలియర్స్

ఆసియా కప్ 2025 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా టైటిల్ స్వీకరించకుండా తప్పు చేసిందని సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ అన్నాడు. ట్రోఫీ అందజేసేవారి విషయంలో టీమిండియా అసంతృప్తిగా ఉండటం తనకు నచ్చేదని చెప్పాడు. క్రీడల్లో రాజకీయాలను జోక్యం చేయకూడదని సూచించాడు. ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన భారత్.. ట్రోఫీ లేకుండానే స్వదేశానికి తిరిగొచ్చింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధ్యక్షుడిగా ఉన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ.. పాకిస్థాన్ మంత్రిగా కూడా కొనసాగుతున్నాడని, ఆయన చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోలేమని టీమిండియా స్పష్టం చేసింది. మరోవైపు తన చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవాలని, ఏసీసీ ప్రెసిడెంట్‌గా ట్రోఫీ ప్రదానం చేయడం తన హక్కు అని నఖ్వీ పట్టుబట్టాడు. చివరకు ట్రోఫీ అందుకోవడానికి భారత్ ముందుకు రాకపోవడంతో నఖ్వీ దాన్ని తీసుకోని వెళ్లిపోయాడు. భారత ఆటగాళ్లు ఊహాజనిత ట్రోఫీతో సంబరాలు చేసుకున్నారు. ట్రోఫీ పట్టుకెళ్లిన నఖ్వీ తీరుపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రోఫీ అతని సొత్తు కాదని మండిపడింది. ఐసీసీకి ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధమైంది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ వ్యవహారంపై స్పందించిన ఏబీ డివిలియర్స్.. భారత్ తీరును పరోక్షంగా తప్పుబట్టాడు. నేరుగా విమర్శించకుండా రాజకీయాలు చేయవద్దని సూచించాడు. 'ఆసియా కప్ ట్రోఫీ అందజేసేవారి విషయంలో టీమిండియా కొంత అసంతృప్తిగా ఉంది. అయితే క్రీడల్లో రాజకీయాలను జోక్యం చేయకూడదని నేను భావిస్తున్నా. క్రీడలకు ఎప్పుడూ రాజకీయాలు దూరంగా ఉండాలి. క్రీడ అనేది ఒక అంశం, అది ఎలా ఆడాలో అలానే ఆడాలి. భారత్ ట్రోఫీ అందుకోకపోవడం బాధగా అనిపించింది. కానీ భవిష్యత్తులో ఈ సమస్యలన్నీ పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నా. ఇలాంటి పరిస్థితులు ఆటను, ఆటగాళ్లను చాలా క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టేస్తాయి. ఇలాంటి పరిస్థితులు చూడటం నాకు ఏ మాత్రం ఇష్టం ఉండదు. ఆసియా కప్ ఫైనల్ తర్వాత చాలా ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. మనం అత్యంత ముఖ్యమైన క్రికెట్‌పైనే ఫోకస్ పెడదాం. భారత్ జట్టు చాలా బలంగా కనిపిస్తోంది. టీ20 ప్రపంచకప్ కోసం సన్నదమవుతుంది. ఈ టోర్నీ మరీ అంత దూరం లేదు. భారత జట్టులో చాలా ప్రతిభ కలిగిన ఆటగాళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారు క్లిష్టపరిస్థితుల్లో బాగా ఆడుతారు. కాబట్టి టీ20ల్లో టీమిండియాకు తిరుగులేదు.'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు.

## బంగ్లా చేతిలో చిత్తుగా ఓడిన పాకిస్థాన్

025 మహిళల వరల్డ్ కప్?లో భాగంగా పాకిస్థాన్?తో జరిగిన మ్యాచ్?లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్?లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. 130 పరుగులు ఛేదనను బంగ్లా జట్టు 31.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 38.3 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన పాక్ మహిళా బ్యాటర్లకు బంగ్లా బౌలర్లు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాక్ మహిళల జట్టును 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. రమీన్ షమీమ్ (23), ఫాతిమా సనా (22), మునీబా అలీ (17), డయానా బేగ్ (16), సిద్రా నవాజ్(15) అలియా రియాజ్ (13) ఇలా ఏ ఒక్కరూ బ్యాటింగ్‌లో బంగ్లా మహిళా బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. షోర్నా అక్తర్ మూడు వికెట్లు తీయగా, మరూఫా అక్తర్, నహిదా అక్తర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిషితా అక్తర్, ఫాతిమా, రబేయా ఖాన్‌లు తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది.

# శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ

2025 మహిళల వరల్డ్?కప్? టోర్నమెంట్?లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్?లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్?లో శ్రీలంకపై టీమ్ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్ వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్?జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్?ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269-8 పరుగులు చేసిం. ఇక డక్?వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్?ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్? డౌన్?లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు. ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్?కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్? చేసిన టీమ్ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్?రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్?ప్రీత్ కౌర్ (21 పరుగులు) ఆకట్టుకున్నారు. లంక బౌలర్లలో ఇనోకా రనవీర 4 వికెట్లు దక్కించుకుంది. ఉదేశిక ప్రబోధిని 2, కులసూరియా, చమరి ఆటపట్టు తలో 1 వికెట్ పడగొట్టారు.

# తొలి టెస్ట్‌కు కరువైన ప్రేక్షకాదరణ

భారత్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌కు ప్రేక్షకాదరణ కరువైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టేడియం మొత్తం ఖాళీగా కనిపిస్తోంది. దాంతో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)పై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకాదరణ లభించే స్టేడియాల్లో టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించాలని మండిపడుతున్నారు. గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ ఇన్నింగ్స్ రెండు సెషన్లలోనే ముగిసింది. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులు హాజరు కాకపోవడంతో వేదికల ఎంపికపై సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చకు దారి తీసింది. 'ఒక దిగువ స్థాయి జట్టుతో ఆడాల్సి వచ్చినప్పుడు టెస్ట్ క్రికెట్‌ను చూడటానికి ఇష్టపడే స్టేడియాన్ని వేదికగా ఎంచుకోవాలి. నిర్దిష్ట టెస్ట్ వేదికలు ఉండాలనే విరాట్ కోహ్లీ సూచనను పరిగణలోకి తీసుకోవాలి. అహ్మదాబాద్ మైదానం దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం. అంత పెద్ద మైదానంలో దిగువ స్థాయి జట్టుకు ఆతిథ్యం ఇవ్వడం వల్ల ఖాళీగా కనిపిస్తుంది. అహ్మదాబాద్ టీ20 మార్క్యూ మ్యాచ్‌లకు మంచి వేదిక. టెస్ట్‌లకు ఏ మాత్రం కాదు. ప్రధాన జట్టుతో ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడినా.. స్టేడియం ఖాళీగానే కనిపిస్తోంది. టూరిజం, కనెక్టివిటీ ఉన్న నగరాలను టెస్ట్ వేదికలుగా ఎంచుకోవాలి. వేదికగా పోస్ట్ చేశాడు.

# కృష్ణ బ్రిడ్జి వద్ద శాశ్వత చెకోప్స్ట్ ఏర్పాటు: కృష్ణ ఎస్సై ఎస్ ఎం. నవీద్

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్తర్వుల మేరకు .







**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 04,( అక్షర కలం)**

నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దుల్లోని కృష్ణ బ్రిడ్జ్ వద్ద 24ళ7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్ ఎం. నవీద్ తెలిపారు. నారాయణపేట జిల్లాలోకి అనధికార రవాణా, మద్యం, గంజాయి ఇతర చట్ట విరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారించడానికి మరియు దొంగతనాల నివారణకు చెక్ పోస్ట్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతిరోజు నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. అలాగే చెకోప్స్ట్ వద్ద సిసి కెమెరాలు లైటింగ్, 24 గంటల షిఫ్ట్ ల వారిగా పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# నూతన దుకాణ ప్రారంభోత్సవ ఆహ్వానం.




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04, (అక్షర కలం)**

మరికల్ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభం, జై మాజిసా హార్డ్వేర్ , దుకాణం తేదీ 05, అక్టోబర్, 20 25, ఆదివారం, ఉదయం గొప్ప ప్రారంభోత్సవం కానున్నదని, జై మాజిసా హార్డ్వేర్ యజమాని ప్రభువు పటేల్ తెలియపరిచారు. నూతన గృహ నిర్మాణం చేయువారు కరెంట్ ఫిట్టింగ్ సామాన్, మరియు హార్డ్వేర్, పెయింట్స్ ,సానిటరీ ,మరియు ప్లైవుడ్ ,తమ షాపులో సరసమైన ధరలకే లభిస్తాయని, మరియు క్వాలిటీ ప్రొడక్ట్స్ అందిస్తామని వారన్నారు. ఇట్టి జై మాజిసా హార్డ్వేర్ షాప్ రైచూర్ రోడ్డు కు గల సరస్వతి మందిరం పక్కకు, అదేవిధంగా, రిషి హై స్కూల్ ఎదురుగా, నూతనంగా నిర్మాణమైన సుధాకర్ గౌడ్ కాంప్లెక్స్ లో ఉంటుందని ప్రతి ఒక్కరూ తమ హార్డ్వేర్ ప్రతి ఒక్కరూ ప్రారంభోత్సవంలో పాల్గొనలన్నారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని- ప్రభువు పటేల్- అక్షర కలం దినపత్రిక ప్రతినిధిని కోరడమైనది.

# నూతన ఎస్పీని కలిసిన, భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 04, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాకు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వినీత్ మర్యాదపూర్వకంగా జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మిస్కిన్ ప్రభు, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, కలిసి పూల బొక్కతో శాలువా ద్వారా ఘనంగా సన్మానించడం జరిగినది.

# జడ్పీటిసి ,ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

**నల్లగొండ, అక్టోబర్ 4 (అక్షర కలం):**



గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత తిరిగి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం ఫిర్యాదులను సమర్పించే నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి.. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

**వలిగొండ అక్టోబర్ 3 అక్షరకలం:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆయన వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని,సామాన్య ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరును స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటింటికి తిరిగి వివరించాలని సూచించారు.కేసీఆర్ పాలనలో కేసీఆర్ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని,గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పీటీసి మొగుల్ల శ్రీనివాస్,నాయకులు పైళ్ళ రాజ్య వర్ధన్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ నాగరాజు,పడమటి మమత,ముద్దసాని కిరణ్ రెడ్డి,డేగల పాండరి, సంజీవరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు వెలికితీత.



**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం జువ్వగూడంలో ఈతకు వెళ్లి గల్లంతైన విద్యార్థుల మృతదేహాలను అధికారులు సిబ్బందితో వెలికి తీశారు. మృతులను నార్కట్ పల్లికి చెందిన నల్గొండ రిషిక్ (17), చౌటుప్పల్ చెందిన పోలోజు హర్షవర్ధన్ (17)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

## బీఆర్ఎస్ యువ నాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 04 (అక్షర కలం) ప్రతినిధి :**

కొండమల్లేపల్లి, అక్టోబర్ 04: మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి, తనపై పెరుగుతున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక కొందరు ఇతర పార్టీ నాయకులు కొన్ని మీడియా వర్గాల్లో, సోషల్ మీడియో తనపై, బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం సరకాదని టిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాలశీతలికణ కేంద్రంలో విలేరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో, సమాజీక కార్యక్రమాల్లో పాల్గొనడంతో తనకు ప్రజాఆధరణ పెరుగుతున్న క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు తన ఇమేజ్ను డ్యామీట్ చేయడానికి కొందరు నాయకులకు తనపై నిరాధరణమైన ఆరోపణలను మీడియో ద్వార చేయించడం సరికాదన్నారు. బాలజీ నాయర్కు తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి బాలజీనాయకక్కు ఇస్తే దానికి నేను కారణ ఎజెంట్ అనడం తప్పు ఆరోపణలు అన్నారు. నేను బాలజీనాయక్ ఎజెంట్ అయితే నిరుపించి నాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని మీడియె సంస్థలతో కుమ్మాకై తన ఎదుగులకు అడ్డుకోవాలని చేస్తే ఊరోమని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు చేస్తు, ప్రజల్లో తన ప్రతిష్ట దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. కేవలం నాపై వ్యక్తిగత దాడి మాత్రమే కాదు, బీఆర్ఎస్ కుటుంబం మొత్తం మీద దాడి అని అన్నారు. తనపై వచ్చిన ఆరోఫణలు నిజం అని నిరుపించాలని అన్నారు. తనపై తప్పుడు చేసిన వారిని ఎవ్వరిని వదిపెట్టమని వారి పేర్లు త్వరలో




బహిర్గతం చేస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కేసీఆర్ హాయాంలో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళ్లి దేశంలోనే నంబర్ వన్గా తీర్చదిద్ది బంగారు తెలంగాణగా మార్చరన్నారు. మండలంలోని పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉండడంతో పాటు వారికి ఏ కష్టం రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. త్వరలో స్థానిన సంస్థ ఎన్నికలు వస్తున్నాయని వాటిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు చేసిన మోసాన్ని వివరించాలన్నారు. ఎంపిటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మండంలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని సత్తాచాటే విధంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలన్నారు. అనంతరం తనపై తప్పుడు ఆరోఫణుల ప్రచురించిన పత్రిక జిల్లా బ్యూరో, డివిజన్ ఇంచార్జ్, మండల రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ. నవీన్ కుమార్కు ఫిర్యాదు చేసినట్లు అభిషేక్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జబ్బు యాదయ్య యాదవ్, రమావత్ దీప్లానాయక్, వద్యా బలరాం నాయక్, పేట రమేష్, రావుల సత్యనారమణ, పెద్దిశెట్టి సత్యం, బోడగిరి, వరికుప్పల పాండు, తొటపల్లి శ్రీను, సురేష్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకలు పాల్గొన్నారు.

# తాత్కాలిక మరమ్మతుల పనులు పూర్తి చేయాలి....- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.....







**మెదక్, అక్టోబర్ 04 (అక్షర కలం):-**

గతంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెనలు చెరువుల తాత్కాలిక పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. శనివారం మెదక్ ,నిజాంపేట్ రామాయంపేట మండలోని పర్వతాపూర్, హవేలీ ఘనపూర్ మండలాలలో వర్షానికి దెబ్బతిన్న రోడ్లను వంతెనలను చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు.



# ముగిసిన హజ్రత్ మహబూస్వాని గందోత్సవాలు.





**నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 04, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ ముందు వెలిసిన హజ్రత్ మహబూబ్స్వాని గంధ మహోత్సవాలు ఈనెల మూడున అనగా శుక్రవారం రాత్రి నిర్వాహకులు మహమ్మద్ కరీం ఖాన్ ఇంటి నుండి గంధోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. ముస్లిం మత పెద్దలు యువకులు స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొని, ఇట్టి మహోత్సవాలకు మరికల్ మండల కేంద్రంలోని మహబూబ్ స్వాని భక్తులు గంధ మహోత్సవాలకు హాజరు అయ్యారు. భక్తులు భారీ ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. దర్గాలు మండలం ప్రజలు అందరూ అసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. అదేవిధంగా మరికల్ మండల అఖిలపక్ష నాయకులకు దర్గా దగ్గర శాలువాకు సంబంధించి స్వాగతం పలికారు. వచ్చిన పెద్దలు యువకులు దర్గా పై చాదర్ కప్పి పూలమాలతో అలంకరించారు. అనంతరం వచ్చిన భక్తులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, కంచరీ హరీష్, బెళగొంది వీరన్న, గొల్ల కృష్ణయ్య,చెన్నయ్య, గోవర్ధన్, దిలీప్ కుమార్, కాటె కొండ ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, లంబాడి రాములు, కర్లీ కృష్ణయ్య,మాజీ సర్పంచ్ కస్పే గోవర్ధన్, హనుమంతు, టిల్లు, ముస్లిం యువకులు, హసన్ అలీ, గోరే కాజా, ఆకుల ఖాజా, ఖాదర్, యూనుస్ ఖాన్, కరెంట్ కాజా, మహమ్మద్ రఫీ, హశ్మతుల్లా, జహంగీర్, కాజా, మహమ్మద్ , రఫీ, ఇంతియాజ్, అల్లా బకాష్, తదితర ముస్లిం స్త్రీలు, హిందూ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ దహదారి విస్తరణ పనులు జనవరిలో ప్రారంభిస్తాం :

**రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి**



**చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి**

65వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనుల కు సంబంధించి డిసెంబర్లో టెండర్లు ఆహ్వానించి జనవరి నెలలో విస్తరణ నిర్మాణ పనులు ప్రారంభించనునట్లు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం చిట్యాల మండలంలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి ఇప్పటికీ ఎలాంటి అలైన్మెంట్ జరగలేదని రైతులు దీనిపై అపోహలు పెట్టుకోకుండా ఉండాలన్నారు. ట్రిబుల్ ఆర్ నిర్మాణానికి సంబంధించి అలైన్మెంట్ జరిగినట్లు, రైతులు భూములు కోల్పోతున్నట్లు మీడియాలో వస్తున్న అపోహాలు ఎవరు నమ్మొద్దని, అలాంటి ప్రక్రియ ఏమి జరగలేదని అన్నారు. డిసెంబర్లో అలైన్మెంట్ ప్రక్రియ పూర్తయ్యాక సీఎం తో మాట్లాడి మంత్రిమండలిలో చర్చించిన అనంతరం రైతులకు న్యాయం చేస్తామన్నారు. దీనిపై ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులతో మాట్లాడి వారిని ఒప్పించిన అనంతరం పనులు చేపడతామన్నారు. దివిస్ కంపెనీ కోసం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ లో మార్పులు చేస్తున్నట్లు మీడియాలో వస్తున్న సమాచారం అవాస్తవమని, ట్రిబుల్ ఆర్ నిర్మాణానికి సంబంధించి ఒకసారి అలైన్మెంట్ అయ్యాక వాటిలో పెద్దపెద్ద కంపెనీలు వచ్చిన లేదా రాజకీయ నాయకుల భూములు వచ్చిన అలైన్మెంట్ మార్చే ప్రసక్తి లేదని దీనిపై ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల శశిపాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు

**చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి**

తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న స్నేహితులు స్పందించి శనివారం ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి సైదమ్మ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-01 లో పదవ తరగతి పూర్తి చేసింది. దసరా పండుగ సందర్భంగా పూర్వ విద్యార్థులు అంతా కలిసి తమ తోటి కలిసి చదువుకున్న సైదమ్మ ఆర్థిక పరిస్థితి స్థితిగతులు సరిగా లేవని తెలుసుకొని ఆమెకు అండగా నిలవాలని ఉద్దేశంతో 50 వేల రూపాయలు పోగు చేసి ఆమె కూతురి పేరు మీద బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి కష్టం వచ్చినా, అవసరం వచ్చిన ఒకరికొకరం సహాయ సహకారాలు అందించుకోవాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉయ్యాల పరమేష్, జన్నపాల శ్రీను, రజిని, సామ బాబు, చెరుకు వెంకన్న, పాకాల సత్యనారాయణ, పెర్కా స్వామీ, ఆనగంటి సైదులు, సల్లోజు రాము, రామకృష్ణ, రవి, జానీ, రాజేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..



# గెలుపు ఒక వాక్యం, ఓటమి ఒక పాఠశాల

## విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య: విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ముగిసిన 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

**హైదరాబాద్: అక్టోబరు 4,( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**

క్రీడాకారులకు గెలుపు ఒక వాక్యం, ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహించిన "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" బుధవారం ఘనంగా ముగిసాయి. చివరిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ చదరంగం బోర్డుపై ముప్పై రెండు గుళికలతో ఆడే ఈ ఆటలో ప్రతి కదలిక ఒక ఆలోచన, ప్రతి తప్పు ఒక పాఠం, ప్రతి విజయము ఒక క్షణికానందమన్నారు. గెలిచిన ఆటగాడి పేరు చెప్పడం సరిపోతుంది. "అతను గెలిచాడు" అని ఒక వాక్యంతో చెప్పేయవచ్చు. అది ఒక గౌరవం, ఆనందం, మధుర జ్ఞాపకం. కానీ గెలుపు అంతటితో ముగిసిపోతుంది. ఓడిన ఆటగాడి కథలో మాత్రం ఎన్నో పాఠాలు దాగి ఉంటాయి. ఎక్కడ పొరపాటు జరిగిందో, ఏ కదలికలో వ్యూహం బలహీనమైందో, ఎలా మారుస్తే తర్వాతి సారి విజయం సాధించగలమో తెలుసుకునే అవకాశం ఓటమి ద్వారా వస్తుంది. ఓటమి అనేది వెనకడుగు కాదు, అది ముందడుగుకు సిద్ధం చేసే ఒక అనుభవ యాత్రని పేర్కొన్నారు. ఆటలో గెలిచిన వారికి శుభాకాంక్షలు చెప్పడం సహజం. కానీ ఓడిన వారినీ అభినందించడం చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు ధైర్యంగా బరిలో నిలబడ్డారు, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడలో గెలిచినా, ఓడినా %-% ఇద్దరికీ చప్పట్లు కొట్టాలి. అదే నిజమైన స్పోర్ట్స్ స్పిరిట్ అని తెలియజేసారు. ప్రతి ఓటమి ఒక పాఠం. ఆ పాఠం ద్వారా వచ్చే సారి మెరుగ్గా ఆడగలమనే విశ్వాసం పెరుగుతుందన్నారు. అనుభవం ఆటగాడిని మరింత బలపరుస్తుందని, ఒక మ్యాచ్ ఓడిపోవడం అంటే కెరీర్ ముగిసిపోవడం కాదన్నారు. అది కొత్త వ్యూహాలకు, కొత్త ఆలోచనలకు, కొత్త విజయాలకు మొదలు మాత్రమేనని అభిప్రాయపడ్డారు. చదరంగం వంటి మేధోక్రీడల్లో విజయాలు సాధించడం ఎంత గొప్ప విషయమో, అదే సమయంలో విద్యను సమాంతరంగా కొనసాగించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆటలో మాత్రమే కాకుండా, జీవితంలోనూ ఒక బలమైన పునాది ఉండాలన్నారు. విద్య వల్లే ఆటగాడికి భవిష్యత్తులో మరింత అవకాశాలు వస్తాయన్నారు. క్రీడల్లో మెరుగ్గా రాణించేటటువంటి విద్యార్థులకు తమ యూనివర్సిటీలో 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తామన్నారు. అదే విధంగా తమ వర్సిటీ విద్యార్థులకు ఎవరైన కోచింగ్ ఇవ్వాలనుకుంటే వారికి ఉద్యోగ అవకాశాలను కూడా ఇస్తామన్నారు.




62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల విజేతలు...

మొదటి స్థానం - తమిళనాడుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఇనియన్ పా కు రూ. 6,00,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

రెండవ స్థానం - కేరళకు చెందిన 15 ఏళ్ల ఇంటర్నేషనల్ మాస్టర్ హెచ్ గౌతమ్ క్రిష్ణకు రూ. 5,00,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

మూడవ స్థానం - పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ శశికిరణ్ క్రిష్ణన్‌కు రూ. 4,00,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

నాలుగవ స్థానం- రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ఆయుష్ శర్మకు రూ. 3,00,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

ఐదవ స్థానం - రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ఆరోన్యక్ ఘోష్‌కు రూ. 2,50,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

ఆరవ స్థానం - పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ గుప్త అభిజీత్‌కు రూ. 2,50,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

ఏడవ స్థానం -తెలంగాణకు చెందిన విఘ్నేష్ అద్వైత్ వేములకు రూ. 2,00,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

ఎనిమిదవ స్థానం - పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబుకు రూ. 2,00,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

తొమ్మిదో స్థానం - రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన గ్రాండ్ మాస్టర్ జే. దీపన్ చక్రవర్తికు రూ. 1,50,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.

పదో స్థానం - కర్ణాటకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ వియాని ఆంటోనియోకు రూ. 1,50,000 నగదు బహుమతి, మెమోంటో అందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ ఎస్.రవితేజకు, ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ సాహు శేఖర్ చంద్రకు ప్రత్యేక బహుమతులను అందజేసారు.కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటార్ ఆర్.అనంత రామ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ సీహెచ్ ఏ ఆర్‌కే వర్మ, ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ ముయాంటీయా, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సెక్రటరీ కే.జగదీష్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేవీవీ శర్మ, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ ప్రారంభం

**డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తాం**

**కేసీఆర్ ప్రభుత్వం ను పట్టించుకోలేదు**

**నేను మంత్రి అయిన తర్వాతనే 90 శాతం పైగా భూసేకరణ చేశాం..అందుకు రైతులను ఒప్పించాం**

**4లేన్ల ను ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నాం..కేంద్రం సహకరించాలి**

**దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేను రైతులకు అన్యాయం చేసే వాళ్లం కాదు**

**రైతుల అంగీకారం తోనే ముందుకు పోతాం**

**ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలో మంత్రుల కమిటీ వేస్తాం**

**నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా..!**

**- మీడియాతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి????**

**చిట్యాల: అక్టోబర్ 04 (అక్షర కలం ):**

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు.శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడారు...2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు కు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల %===% 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు.



**దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఆందోళన వద్దు:**

దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు."నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా" అంటూత్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ,నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు.నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి - భద్రాచలం హైవే,ఎల్బీనగర్ - మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు.హైదరాబాద్ - విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. "నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోను" అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు.



# విజ్ఞాన్స్ వర్సిటి 62వ నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ విజేతగా " ఇనియన్ పా " ( తమిళ్ నాడు)

**హైదరాబాద్: అక్టోబర్ 4,( గ్రేట్ తెలంగాణ స్పోర్ట్స్ న్యూస్):**




ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూర్ జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ లో నిర్వహించిన 62వ నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ పోటిలలో తమిళ్




నాడు రాష్ట్రానికి చెందిన గ్రాండ్ మాస్టర్ "ఇనియన్ పా" విజేతగా నిలిచాడు. భారత దేశం నుండి ఈ చెస్ టోర్నమెంట్ కి 394 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో 14 మంది గ్రాండ్ మాస్టర్స్, 30మంది ఇంటర్ నేషనల్ మాస్టార్స్, 15 మంది ఫిడే మాస్టర్స్ పాల్గొన్నారు. అయితే గ్రాండ్ మాస్టర్ ఇనియన్ పా మొత్తం 11రౌండ్స్ ఆడి, 9 పాయింట్లు సాధించారు. 11రౌండ్స్ లో 7 రౌండ్‌లు గెలవగా,4 రౌండ్‌లు డ్రా గా ముగించారు. చివరి 11వ రౌండ్లో గ్రాండ్ మాస్టర్ అభిజిత్ గూప్తా పై ఇనియన్ పా తనదైన శైలిలో ప్రతిభను కనబరచి ఓడించి 62వ నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ ని కైవసం చేసుకొని రూ: 6,00,000 లక్షల నగదు బహుమతి తో పాటు మెమోంటో అందుకున్నారు. ఈ టోర్నమెంట్ చివరి రోజు ప్రైజ్ డిస్టిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొని టోర్నీ విజేత అయిన 'ఇనియన్ పా' కు నగదుచెక్కు తో పాటు మెమోంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ, క్రీడాకారులకు గెలుపు ఒక వాక్యం అని, ఓటమి అనేది ఒక పాఠశాల లాంటిదని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో గెలిచినా, ఓడినా వారికి చప్పట్లతో అభినందించడం ఒక స్పిరిట్ అని పేర్కొన్నారు.

# తండావాసికి ఎంబీబీఎస్ సీటు....

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విక్రమ్ నాయక్....

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,04, (అక్షర కలం)**



నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామం మదుగుల మల్లయ్య తాండ చెందిన విద్యార్థి విక్రమ్ నాయక్ ఎంబిబిఎస్ సీట్ సాధించారు. విక్రమ్ నాయక్ తల్లిదండ్రులు తన కుమారుడు ఎంబిబిఎస్ సీటు సాధించడంతో చాలా ఆనందంగా ఉందని తెలియపరిచారు. అలాగే తాండవాసులు స్నేహితులు ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి నుంచి జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న పాండు నాయక్.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,04, (అక్షర కలం)**




ధన్వాడ మండలంలో గిరిజనులు 38 శాతం వరకు ఉన్నారు దాదాపు 6వేల పై చిలుకు ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో ఆ ఏడు మంది సర్పంచ్లు ఇద్దరూ ఎంపీటీసీలు ఒక ఎంపీపీ జెడ్పిటిసి గా కొనసాగారు. అందుకు గిరిజనులందరూ ఏకమై ఏ పార్టీ టికెట్ ఇస్తారు. అని ఆశిస్తూ ఒక్క జడ్పిటిసిస్థానం అయినా జనరల్ స్థానంలో గిరిజనులు దక్కించుకునాలి అని ఆశిస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 04, (అక్షర కలం)**

జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, తెలిపారు.



# గెలుపు గుర్రాల కోసం ప్రధాన పార్టీల కసరత్తు....?

## - ఎవరి వ్యూహాలు వారివే...?




**కొల్చారం, అక్టోబర్ 04 (అక్షర కలం):-**

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ రావడంతో పల్లెల్లో ఎన్నికల సందడినెలకొంది ఆశావాహులు రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీకి సిద్ధమ వుతున్నారు. ఈ ఎన్నికలకు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు పార్టీ లకు అతీతంగా జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను గెలుచు కుని జెడ్పి,ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకోవాలని వ్యూహాలు రచిస్తున్నారు.

### - చేసింది చెప్పాలని కాంగ్రెస్ పార్టీ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారెంటీలతో రూపొం దించిన పథకంలో భాగంగా రైతు భరోసా,సన్నబియ్యం, బోనస్,మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి,చేయూత ప్రభు త్వం తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రభుత్వం చూస్తుంది ఎమ్మెల్యే పార్టీ నేతలకు మార్గదర్శకాలు చేయనున్నారు.

### - సాధ్యమైనన్ని గెలవాలి భారతీయ జనతా పార్టీ....

భారతీయ జనతా పార్టీ సాధ్యమైనంత ఎక్కువ స్థానాలు గెలవాలని చూస్తుంది పార్టీ పెద్ద నేతలు దిశానిర్దేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని శ్రేణులకు పిలుపునిచ్చారు నర్సాపూర్ నియోజకవర్గం కార్యకర్తలకు సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రచారం చేయా లని నిర్ణయించారు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసికెళ్లాలని చూస్తున్నారు.

### - వైఫల్యాలను ఎండగట్టా లని బీఆర్ఎస్ పార్టీ కసరత్తు...

టిఆర్ఎస్ నేతలు అభ్యర్థుల గెలుపునకు ప్రణాళికలు రచిస్తున్నారు మండల గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సమయతమవుతున్నారు మండల గ్రామ స్థాయిలో సమస్యలపై ప్రభావం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

# రవితేజ రెడ్డి వైపు యువత చూపు...

### - గతంలో జడ్పిటిసి గా చేసిన కరుణ మల్లారెడ్డి సేవలు మరువలేము....

### - కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజల అభిప్రాయం..

**కొల్చారం, అక్టోబర్ 04 (అక్షర కలం):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పైతర గ్రామానికి చెందిన యాబన్నగారి రవితేజ రెడ్డి పేరు బలంగా వినిపిస్తుంది. కొల్చారం మాజీ జెడ్పిటిసి యాబన్నగారి కరుణ మల్లారెడ్డి అప్పట్లో టిడిపి ప్రభుత్వంలో కొల్చారం మండలం జడ్పిటిసిగా పనిచేసే కొల్చారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విష యాలను వివిధ గ్రామాల ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించిన యావన్న గారి మల్లారెడ్డి.. ఉమ్మడి మెదక్ జిల్లా ఉన్నప్పుడు అప్పటి హయాంలో కొల్చారం మండలం జడ్పిటిసిగా యావన్న వారి కరుణ మల్లారెడ్డి పని చేశారు... కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల పై కప్పులు విద్యార్థులపై పడడంతో వెంటనే అక్కడికి చేరుకున్న కరుణ మల్లారెడ్డి.. అప్పటి కలెక్టర్ శాంతి కుమార్ తో వెంటనే చిన్న ఘనపూర్ పాఠశాలను మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడారు... ఆ విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా కలెక్టర్ శాంతి కుమారి చిన్న ఘనాపూర్ పాఠశాల సందర్శించారు...





### - రవితేజ రెడ్డి వైపు యువత చూపు....

కొల్చారం మండలంలో అన్ని గ్రామాల యువ నాయకులు కొల్చారం మండలం జడ్పిటిసిగా పోటీ చేస్తున్నందుకు సిద్ధంగా ఉన్న యాభన్న గారి కరుణ మల్లారెడ్డి కుమారుడు రవితేజ రెడ్డి వైపు యువకులు మొగ్గు చూపుతున్నారని స్థానిక సమాచారం..

### - మాజీ జెడ్పిటిసి కరుణ మల్లారెడ్డి చేసిన సేవలు మరువలేము...

టిడిపి ప్రభుత్వ హయాంలో కొల్చారం మండలం జడ్పిటిసిగా పనిచేసిన యాబన్నగారి కరుణ మల్లారెడ్డి చేసిన సేవలు మరువలేమని కొల్చారం మండలం చెందిన వివిధ గ్రామాల ప్రజలు వారి అభిప్రాయాలను చెప్పారు. కొల్చారం మండలం జడ్పిటిసి గా యాబన్నగారి కరుణ మల్లారెడ్డి కుమారుడు రవితేజ రెడ్డి కొల్చారం జడ్పిటిసిగా భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని కొల్చారం మండల ప్రజలకు ఉందని వారి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### - ఏ వ్యక్తిని పలకరించిన రవితేజ రెడ్డి పేరే...

కొల్చారం జడ్పిటిసిగా ఎవర్ని గెలిపిస్తారని ప్రజలను అడుగుతే పైతర గ్రామానికి చెందిన యాబన్నగారి కరుణ మల్లారెడ్డి తెలంగాణ రాష్ట్రం కోసం రోడ్లమీద ధర్నాలు చేసిన నాయకుడు మల్లారెడ్డి అని ప్రజలు అంటున్నారు. తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన కుమారు రవితేజ రెడ్డిని జెడ్పీటీసీ గెలిపించుకునే ఆలోచనలో కొల్చారం మండల ప్రజలు ఉన్నట్లు సమాచారం..

# నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను రక్షించిన.... పోలీసు, అగ్నిమాపక సిబ్బంది...

**కొల్చారం, అక్టోబర్ 04 (అక్షర కలం):-**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల ఆలయం సమీపంలోని చెక్ డ్యాం వద్ద శనివారం జరిగిన ఘటనలో ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో రక్షించారు. హైదరాబాద్ కూకట్‌పల్లి నుండి వచ్చిన సుమారు 20మంది యువకులు అమ్మవారి విగ్రహ నిమజ్జనం అనంతరం స్నానం చేస్తుండగా వినయ్ అనే యువకుడు కాలు జారి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. అతడిని కాపాడేందుకు మరో యువకుడు సాయి కూడా నదిలోకి దిగి ప్రవాహంలో







కొంతదూరం కొట్టుకుపోయారు. ఇద్దరూ నది మధ్యలో చెట్లను పట్టుకొని ప్రాణభయంతో నిలిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన తోటి స్నేహితులు, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఉన్నతాధికారుల సూచనల మేరకు డీఎస్పీ ప్రసన్నకుమార్ , రూరల్ సీఐ జార్జి అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకటేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది, పోలీసుల సహకారంతో తాడు సాయంతో నీటిలోకి దిగి ఇద్దరు యువకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారిని అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా స్థానికులు, తోటి యువకులు పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు. ఈ ఘటనపై మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, విగ్రహ నిమజ్జనాల కోసం వచ్చే వారు నది ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లరాదని సూచించారు. అలాగే పోలీసులు ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ప్రమాదంలో ఇద్దరు యువకుల ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు, క్యూఆర్టీ మరియు అగ్నిమాపక సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.



# హుస్నాబాద్‌లో 8న గిరిజనుల మహాసమ్మేళనం

- ప్రతి తండా నుండి వేలాదిగా తరలిరావాలి
- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలు సహించం
- ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు బానోతు కిషన్ నాయక్





**హుస్నాబాద్ : (అక్షర కలం)**

హుస్నాబాద్‌లో గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా ఈనెల 8వ తేదీన తిరుమల గార్డెన్‌లో భారీ గిరిజన సమ్మేళనం జరగనుంది. హుస్నాబాద్ పట్టణంలోని జికె ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం గిరిజన సంఘాల నాయకులు సమావేశమై ఈ కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ కొంతమంది గోండు, ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించడానికి కుట్రలు పన్నుతున్నారు. వారితో కొన్ని అదృష్ట శక్తులు కూడా పనిచేస్తున్నాయి. లంబాడీల హక్కులను కాపాడుకోవడం కోసం భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఏనె అమరవీరుల స్తూపం నుండి తిరుమల గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గిరిజన నాయకులు హాజరవుతారని చెప్పారు. ప్రతి తండా నుండి వేలాదిగా గిరిజన సమాజం తరలిరావాలన్నారు. నాయకులు గిరిజన సమాజాన్ని ఏకతాభావంతో తరలి వచ్చి సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన ఉద్యోగులు, సంఘ నాయకులు లావుడ్య బిక్షపతి, లావుడ్య రవి, గుగులోతు శంకర్ నాయక్, భూక్య శ్రీనివాస్, భూక్య తిరుపతి నాయక్, గుగులోతు రాజు నాయక్, భూక్య కృష్ణా నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, మాలోత్ రామ్ చందర్ నాయక్, ధరావత్ తిరుపతి నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, బానోత్ అనిల్ నాయక్, వెంకటేష్ నాయక్, లకవత్ వెంకటేష్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ "మానసిక ఆరోగ్యం" పై దృష్టి సారించాలి






## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, అక్టోబర్ 04 (అక్షర కలం ) ప్రతినిధి :**

ఈ నెల 4 నుండి 12 వరకు "మానసిక ఆరోగ్యం-శ్రేయస్సు" పై లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ వారు నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో రకంగా మానసికంగా బాధపడుతున్నారని,మరికొందరు మానసిక వత్తిడికి లోనవుతున్నారన్నారు. అయినప్పటికీ మనం ఈ సమస్యను పక్కన పెడుతున్నామని, మానసిక వత్తిడి తగ్గాలంటే జీవన విధానం మార్చుకోవాలని ,స్మార్ట్ ఫోన్ ను సాధ్యమైనంతగా తగ్గించాలని, ప్రత్యేకించి పాఠశాల, కళాశాల విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ను పక్కన పెట్టాలన్నారు. పెద్దలు సైతం రాత్రి సమయాలలో వత్తిడి లేకుండా ఉన్నప్పుడే మంచి నిద్రతో




పాటు, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మానసిక ఆరోగ్యం పై లయన్స్ క్లబ్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నంత మాత్రాన సరిపోదని ,మానసిక ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా ముఖ్యమని, దీనికై ఉదయపు నడక, ప్రశాంతత, ఒత్తిడికి లోను కాకుండా ఉండడమే ముఖ్యమని అన్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసు వారు సైతం గుండెజబ్బులతో చనిపోతున్న విషయాన్ని మనం గమనిస్తున్నామని, మనిషి అనేక రకాల ఒత్తిళ్లకు గురి కావడం జరుగుతున్నదని, ఈ వత్తిడికి అన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానసికంగా దృఢంగా ఉండేలా చూసుకోవాలని , మెదడుకు ఆ విధంగా శిక్షణ ఇవ్వాలని,ఇందుకు గాను తప్పనిసరిగా ఒత్తిడి కల్పించని అంశాలను చదవాలని చెప్పారు.పోటీ పరీక్షలు,ఇతర అంశాలలో పేద పిల్లలకు సహాయం చేసేందుకు నల్గొండలో ఒక టౌన్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ విషయంలో లయన్స్ క్లబ్ సహకరించాలని కోరారు. లయన్స్ క్లబ్ లాగా అందరూ ముందుకు వచ్చి సామాజిక సేవా పద్ధతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు.

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ .**

**సూర్యాపేట అక్టోబర్ 04( అక్షర కలం): ప్రతినిధి :**

దివంగత మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. మంత్రులు ,ప్రముఖులు నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి దివంగత నేతకు ఘన నివాళులర్పించారు.



ప్రజల కడసారి సందర్శనార్థం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని తుంగతుర్తి లోని వారి వ్యవసాయ క్షేత్రం లో ఉంచారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వృద్ధులు,వికలాంగుల సంక్షేమ శాఖ, ఇన్చార్జి మంత్రివర్యులు అడ్లురు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు దివంగత నేత దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దామోదర్



రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మందుల సామేలు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి,జగదీశ్ రెడ్డి, బి లక్ష్మారెడ్డి , అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, యశస్విని రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్లు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,చెవిటి వెంకన్న యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,ఇతర ప్రముఖులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.తమ దివంగత నేత ను చివరి చూపు చూసేందుకు ప్రజలు, అభిమానులు తండోపతండాలుగా వచ్చి నివాళులు అర్పించారు.అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

# రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**పేద ప్రజల కోసం ఆస్తిని దారాదత్తం చేసిన మహోన్నత వ్యక్తి**

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**మంత్రి క్యాంపు కార్యాలయంలో దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ శ్రేణులు**



**నల్లగొండ, అక్టోబర్ 04 (అక్షర కలం) ప్రతినిధి :**

మాజీ మంత్రి టైగర్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేద ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని అన్నారు.తన ఆస్తి మొత్తం పేద ప్రజల కోసం దారతత్వం చేసిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నాడని అన్నారు. ఆయన నిజంగానే టైగర్ల బతికాడని పేర్కొన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, గంగుల సైదులు, గురుజ వెంకన్న గౌడ్, కంచర్ల ఆనంద్ రెడ్డి, నల్లగొండ అశోక్, శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యపేట నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం అర్పించి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

**సూర్యాపేట, అక్టోబర్ 04 (అక్షర కలం) ప్రతినిధి :**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీకి, ప్రజలకు అంకితభావంతో సేవలందించిన దామన్న గారి మరణం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటు. ఆయన చూపిన ప్రజాసేవా తపన, నిష్ఠ, విలువలు మనందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట అక్టోబర్ 04 (అక్షర కలం) ప్రతినిధి :**

శనివారం ఆయన అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా తనిఖీ చేశారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పి హెచ్ సి ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి రిజిస్టర్స్, రికార్డ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955